తక్కువ నీటి అవసరం, స్వల్పకాలిక పంటలను ప్రోత్సహించేందుకు మిషన్ వైవిధ్యం కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రభుత్వ విప్ తెలిపారు. ఇందులో భాగంగా వానాకాలంలో 21 వేల ఎకరాల్లో పెసర, 2,600 ఎకరాల్లో కంది, 1,390 ఎకరాల్లో మినుము సాగు చేసినట్లు వివరించారు. మారుమూల గ్రామాలు, నిరుపేదలు అధికంగా ఉన్న మహబూబాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ తెలిపారు. జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పార్లమెంటు, శాసనమండలి, శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, ప్రభుత్వ యంత్రాంగం, పాత్రికేయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ బి.లావణ్య, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్‌కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తం, డీఆర్వో నాగలక్ష్మి, డీఆర్‌డీఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, డీఏఓ విజయచంద్ర, జిల్లా అధికారులు, సిబ్బంది, పుర ప్రముఖులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టేషన్ బెయిల్ కోసం రూ.10లక్షల లంచం



**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రాల్లోని పోలీసు వ్యవస్థను పూర్తిగా భ్రష్టుపట్టించాయి. కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు ఒక కేసులో నిందితుడికి స్టేషన్ బెయిల్ ఇవ్వడానికి ఏకంగా పది లక్షల రూపాయలు డిమాండ్ చేశారు. బాధితుడిని నానా రకాలుగా వేధించి తీవ్ర మానసిక క్షోభకు గురిచేశారు. అధికార బలంతో సామాన్య ప్రజలను దోచుకోవడం మోదీ హయాంలో నిత్యకృత్యమైంది. బాధితుడు విసిగిపోయి నేరుగా ఏసీబీ అధికారులను ఆశ్రయించాల్సి వచ్చింది. కేంద్రంలోని బీజేపీ పెద్దల అండదండలతోనే కిందిస్థాయి అధికారులు కూడా ఎటువంటి భయం లేకుండా భారీ వసూళ్లకు పాల్పడుతున్నారు. సామాన్యుడి ప్రాణాలకు ఆస్తులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులే లంచాలు తీసుకోవడం అత్యంత హేయమైన చర్య. మోదీ సర్కార్ దేశంలో అవినీతిని అరికట్టడంలో పూర్తిగా విఫలమైంది. ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు తాకట్టు పెడుతున్న మోదీ నాయకత్వంలో ప్రభుత్వ యంత్రం పూర్తిగా దిగజారిపోయింది. ఈ ఘటన ద్వారా పోలీసు శాఖలోని కుళ్ళిన వ్యవస్థ బట్టబయలైంది. ప్రజల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించి పాలకుల స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేస్తున్న దుర్మార్గపు పరిపాలన దేశంలో సాగుతోంది. లంచం తీసుకునే బాధ్యతను సీఐ ఆంజనేయులు నేరుగా ఎస్సై జ్ఞానేందర్ రెడ్డికి అప్పగించారు. ఈ అవినీతి వ్యవహారంలో ఉన్నతాధికారుల పాత్ర కూడా స్పష్టంగా బయటపడింది. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్లనే చిన్న ఉద్యోగుల నుండి పెద్ద అధికారుల వరకు అందరూ లంచాలకు అలవాటు పడ్డారు. ఎస్సై జ్ఞానేందర్ రెడ్డికి బిర్యానిలు కూల్ డ్రింక్స్ తీసుకు రావాలంటూ నిందితుడిని తీవ్రంగా వేధించారు. స్థాయిని మరిచి అధికారాన్ని దుర్వినియోగం చేసిన ఈ మృగాళ్లకు చట్టం సరైన శిక్ష వేయాలి. గణేశుల నిమజ్జన విధుల్లో ఉన్న సమయంలోనే ఎస్సై ఐదు లక్షల రూపాయల లంచం తీసుకున్నాడు. ఏసీబీ అధికారులు రావడం గమనించి ఎస్సై అక్కడి నుంచి భయంతో పరుగులు తీశాడు. కెమికల్ టెస్టులు చేయించుకోకుండా అధికారులను ముప్పుతిప్పలు పెట్టే ప్రయత్నం చేశాడు. చివరకు అధికారులు ఇద్దరినీ అరెస్టు చేసి వారి ఇళ్లలో సోదాలు నిర్వహించారు. మోదీ పాలనలో నేరగాళ్లకు ఇటువంటి రక్షణే లభిస్తోందని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు. చట్టాన్ని కాపాడాల్సిన రక్షకభటులే భక్షకులుగా మారడం చాలా సిగ్గుచేటు. ఈ అవినీతి పాలన పూర్తిగా అంతమవ్వాలి. ప్రజలందరూ ఈ అక్రమాలను ముక్తకంఠంతో తీవ్రంగా ఖండించాలి. కీసర సీఐ ఆంజనేయులు ఇంట్లో ఐదు లక్షలు అలాగే ఎస్సై జ్ఞానేందర్ ఇంట్లో పది లక్షల రూపాయల నగదును ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. భారీ ఎత్తున స్థిరాస్తులకు సంబంధించిన పత్రాలను కూడా గుర్తించి సీజ్ చేశారు. నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి దేశంలో అవినీతిపరుల సంపద విపరీతంగా పెరిగిపోయింది. పేదల కష్టాలను పట్టించుకోకుండా మోదీ కేవలం తన కార్పొరేట్ స్నేహితులకు మాత్రమే కొమ్ముకాస్తున్నారు. ప్రభుత్వ శాఖలలో ప్రతి పనికి రేట్లు ఫిక్స్ చేసి దోచుకుంటున్న వైనం ఈ దాడులతో బట్టబయలైంది. సాధారణ ప్రజలు తమ పనుల నిమిత్తం ప్రభుత్వ కార్యాలయాలకు వెళితే లంచం ఇవ్వనిదే ఫైల్ కదలని పరిస్థితి ఏర్పడింది. మోదీ ప్రభుత్వ అసమర్థ పాలన వలనే వ్యవస్థలు పూర్తిగా నిర్వీర్యమైపోయాయి. ప్రజల చెమట చుక్కలను దోచుకుంటున్న ఇలాంటి అవినీతి అధికారులకు రాజకీయ నాయకుల అభయం లభిస్తోంది. దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు త్వరలోనే తరిమికొట్టడం ఖాయం. అవినీతిని అంతం చేస్తామని చెప్పిన మోదీ మాటలన్నీ ఉత్త మాటలుగానే మిగిలిపోయాయి. కీసర బోగారం ప్రాంతాల ప్రజలు ఈ ఘటనపై తీవ్రంగా స్పందించి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పలు కేసుల విషయంలో ఈ అధికారులు తమను చిత్రహింసలకు గురిచేశారని వాపోయారు. లంచాల పేరుతో నిత్యం వేధించిన ఈ దొంగల ఆట కట్టించిన ఏసీబీ అధికారులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎదుట బాణాసంచా కాల్చి ప్రజలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మోదీ పాలనలో అణచివేతకు గురవుతున్న సామాన్యులు ఇలాగే ఒక్కటై నిలవాలని ఈ ఘటన నిరూపించింది.

# కేటీఆర్ పాదయాత్రపై కోమటిరెడ్డి సెటైర్లు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

నల్లగొండ జిల్లా వేదికగా రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ అగ్రనాయకత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆర్ఎస్ నేతలకు అధికారాన్ని అడ్డం పెట్టుకుని ప్రజల సొత్తు దోచుకోవడం తప్ప మరొకటి తెలియదని మండిపడ్డారు. ఇటీవల శాసనసభ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ నాయకుల భూ బాగోతాలను సర్వే నంబర్లతో సహా ఆధారాలతో బయటపెట్టారని, ఆ వివరాలు వింటే అందరి కళ్లు తిరిగే పరిస్థితి నెలకొందని వ్యాఖ్యానించారు.

**వందల ఎకరాల ఆస్తులు ఎలా వచ్చాయి?**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఏకంగా 600 ఎకరాల భూమి ఉంటే, ఆయన కుటుంబ సభ్యులైన కేటీఆర్, హరీష్ రావులకు వందల ఎకరాల భూములు ఎలా వచ్చాయని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిధిలో పేద దళితులకు చెందిన ఎస్సీ భూములు, అసైన్డ్ భూములు కూడా ఉన్నాయని ఆరోపించారు. మంత్రి కాకముందు కేవలం బైక్, బస్సుల్లో తిరిగిన మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి ఈ రోజు కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయో ప్రజలకు చెప్పాలన్నారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తనకు సొంతంగా కేవలం మూడు ఎకరాల భూమి మాత్రమే ఉందని, తాను సంపాదించుకున్నదంతా ప్రజల ప్రేమాభిమానాలేనని తెలిపారు. యూత్ కాంగ్రెస్‌లో ఉన్నప్పటి నుంచే తాను బెంజ్ కారులో తిరిగానని, పదవిలో ఉన్నప్పుడు మాత్రమే ప్రభుత్వ వాహనం వాడతానని స్పష్టం చేశారు.

**పోతిరెడ్డిపాడును జగన్‌కు రాసిచ్చిన కేసీఆర్**

తెలంగాణ నీటి హక్కులను పక్కనబెట్టి సొంత తాత జాగీరులాగా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను అప్పటి ఏపీ సీఎం జగన్‌కు కేసీఆర్ రాసిచ్చారని మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన ఈ చారిత్రక ద్రోహాన్ని గ్రహించినందుకే కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని 36 అసెంబ్లీ స్థానాలకు గానూ కాంగ్రెస్ పార్టీని 30 స్థానాల్లో ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు, పేదలకు ఏనాడూ సహాయం చేయని నేతలు, ఇప్పుడు ప్రజల మధ్య తిరిగినా ప్రయోజనం ఉండదన్నారు.

**పాదయాత్ర చేసినా బీఆర్ఎస్‌ను ప్రజలు నమ్మరు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాబోయే రోజుల్లో పాదయాత్ర కాదు కదా పొర్లు దండాల యాత్ర చేసినా ప్రజలు కేసీఆర్‌ను, బీఆర్ఎస్ పార్టీని ఎంతమాత్రం నమ్మరని ఎద్దేవా చేశారు. నాలుగు ముక్కలు ఇంగ్లీష్ మాట్లాడటం వచ్చు కదా అని ఇతరులు మాట్లాడే ఇంగ్లీష్‌ను తప్పుపడితే సరిపోదని వ్యాఖ్యానించారు. పిల్లికి కూడా బిచ్చం పెట్టని నైజం ఉన్న బీఆర్ఎస్ నేతలు, నకిలీ సానుభూతితో ప్రజల్లోకి వస్తే పుట్టగతులు ఉండవని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హెచ్చరించారు.

# విలీన దినోత్సవాన్ని బీజేపీ వక్రీకరిస్తోంది

- రజాకార్–ఆర్ఎస్ఎస్ అర్థం ఒక్కటే..
- సాయుధ పోరాట చరిత్ర మంత్రులకు తెలియదా?
- కుల, మతాలకు అతీతంగా సాగిన తెలంగాణ రైతాంగ పోరాటం.
- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య

**మహబూబాబాద్ జిల్లా**
**విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్**



భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం ఫలితంగానే తెలంగాణ భారతదేశంలో విలీనమైందని, అయితే సెప్టెంబర్ 17 విలీన దినోత్సవాన్ని బీజేపీ వక్రీకరిస్తోందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్. వీరయ్య అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు వివరించాలని ఆయన కోరారు. గురువారం మహబూబాబాద్‌లోని వీఆర్ఎన్ గార్డెన్స్‌లో సీపీఎం పట్టణ కార్యదర్శి భాను సీతారామ అధ్యక్షతన నిర్వహించిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభలో వీరయ్య మాట్లాడారు. సెప్టెంబర్ 17ను విమోచన దినోత్సవంగా కాకుండా విలీన దినోత్సవంగా పేర్కొన్నారు. ఎర్రజెండా ఆధ్వర్యంలో కుల, మతాలకు అతీతంగా సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రులు శకావత్, కిషన్‌రెడ్డి, బండి సంజయ్ తెలంగాణ సాయుధ పోరాటాన్ని ప్రస్తావించకుండా విలీన దినోత్సవాన్ని నిర్వహించడం చరిత్రను విస్మరించడమేనని విమర్శించారు. కమ్యూనిస్టులు, ఎర్రజెండా లేకుండా తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లేదన్నారు. నైజాం నిరంకుశ పాలన, దొరలు, భూస్వాములు, దేశ్‌ముఖ్‌ల దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని విస్మరించి కేవలం విలీనాన్ని ప్రస్తావించడం సరికాదన్నారు. రజాకార్ అంటే స్వయంసేవక్ అని, ఆర్ఎస్ఎస్ అంటే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అని పేర్కొంటూ, రెండు పదాల అర్థంలో 'స్వయంసేవక్' అనే పదం ఉందని వీరయ్య అన్నారు. అప్పట్లో ఆర్ఎస్ఎస్ యువతను సాయుధ పోరాటంలో పాల్గొనవద్దని, బ్రిటిష్ సైన్యంలో చేరాలని పిలుపునిచ్చిందని ఆయన ఆరోపించారు. సామ్రాజ్యవాదానికి అనుకూలంగా వ్యవహరించిన శక్తుల చరిత్రను ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1946 నుంచి 1951 వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం సాగిందని వీరయ్య తెలిపారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా రైతులు, కూలీలు, పేదలు పెద్ద ఎత్తున ఉద్యమించారని, గెరిల్లా దళాలు నైజాం, రజాకార్లు, దొరలకు వ్యతిరేకంగా పోరాడాయని చెప్పారు. పోరాట ఫలితంగా భూస్వాముల ఆధీనంలోని లక్షలాది ఎకరాల భూమి పేదల చేతుల్లోకి వెళ్లిందన్నారు. తెలంగాణ విలీన ప్రక్రియలో యూనియన్ సైన్యం ప్రవేశించిన అనంతరం సాయుధ రైతాంగంపై దాడులు జరిగాయని, వేలాది మంది ప్రాణాలు కోల్పోయారని వీరయ్య పేర్కొన్నారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలను విస్మరించి చరిత్రను వక్రీకరించడం సరికాదన్నారు. తెలంగాణలో యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కొరవడుతున్నాయని, కనీస వేతనాలు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. దళితులు, గిరిజనులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాలతో కుటుంబాలను పోషించడం సాధ్యమేనా అని ప్రశ్నించారు. పేదల కోసం ఇళ్లు, ఉపాధి, భూమి వంటి అంశాల్లో ఇచ్చిన హామీల అమలుపై కేంద్రాన్ని నిలదీశారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో మహబూబాబాద్ ప్రాంతంలో ఎర్రజెండాను విస్తరించాలని, ప్రజా సమస్యలపై ఐక్య పోరాటాలను బలోపేతం చేయాలని వీరయ్య పిలుపునిచ్చారు.

**మానుకోటలో నైజాం రాజు అవశేషాలు**
**సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్**

మహబూబాబాద్ ప్రాంతంలో నైజాం నిరంకుశ, నియంతృత్వ పాలనకు సంబంధించిన అవశేషాలు ఇప్పటికీ కనిపిస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఈ ప్రాంతానికి చెందిన పలువురు కమ్యూనిస్టు యోధులు అమరులయ్యారని తెలిపారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సెప్టెంబర్ 10 నుంచి సెప్టెంబర్ 17 వరకు సీపీఎం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహించినట్లు చెప్పారు. మహబూబాబాద్, గార్ల, తాళ్ల సంకీస, పెద్దముప్పారం తదితర ప్రాంతాల్లో కమ్యూనిస్టులు పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. డోర్నకల్ మండలం తాళ్ల సంకీస గ్రామంలో కమ్యూనిస్టు యోధుడు తుమ్మ శేషయ్య ఆచూకీ కోసం రజాకార్లు గ్రామాన్ని చుట్టుముట్టారని, ఆయన ఆచూకీ చెప్పకపోవడంతో 21 మందిని హతమార్చి వరిగడ్డిలో వేసి సజీవ దహనం చేశారని సాధుల శ్రీనివాస్ పేర్కొన్నారు. నైజాం రాజు మహబూబ్ అలీ ఖాన్ వేట కోసం మానుకోటలోని షికార్‌ఖానా గడ్డకు వచ్చేవాడని, ఆయన పేరుతోనే మహబూబాబాద్ పేరు ఏర్పడిందని తెలిపారు. ఈ ప్రాంతంలో దొరలు, భూస్వాముల ఆధీనంలో వేలాది ఎకరాల భూములు ఉండేవని, వారి దోపిడీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టు యోధులు పోరాడారని చెప్పారు. ఈ వార్షికోత్సవ సభలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య, సమ్మెట రాజమౌళి, నాయకులు రావుల రాజు, దుడ్డేల రామ్మూర్తి, చాగంటి భాగ్యమ్మ, కుమ్మరిగుంట్ల నాగన్న, హేమనాయక్, బానోతు వెంకన్న, దుగ్గి లక్ష్మీనారాయణ, బానోత్ బాబు, పట్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## తంగడిపల్లిలో మానవత్వం చాటుకున్న చైర్‌పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్

- నెల రోజుల ఫిజియోథెరపీ ఖర్చు తానే భరిస్తానని హామీ



**చౌటుప్పల్,విశాల భారతి:** సేవే లక్ష్యంగా, అండగా ఉంటాననే నినాదంతో ముందుకు సాగుతున్న చౌటుప్పల్ పాలక చైర్‌పర్సన్ శ్రీ మొగుదాల పావని రమేష్ గౌడ్ మరోసారి తమ దాతృత్వాన్ని, మానవత్వాన్ని చాటుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, లక్ష్మి గార్ల సేవా మార్గంలో పయనిస్తూ పేదలకు అండగా నిలుస్తున్న రమేష్ గౌడ్ తంగడిపల్లి గ్రామంలో అపదలో ఉన్న యువకుడిని ఆదుకున్నారు.

**అసలేం జరిగిందంటే...**

తంగడిపల్లి గ్రామానికి చెందిన కొండ రాజు అనే యువకుడు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో వెన్నుపూసకు తీవ్ర గాయమై నడవలేని స్థితిలో ఇంటికే పరిమితమయ్యాడు. విషయం తెలుసుకున్న చైర్‌పర్సన్ రమేష్ గౌడ్ వెంటనే స్పందించి, బాధిత యువకుడి ఇంటికి వెళ్లి పరామర్శించారు. యువకుడి ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ ఆర్థిక ఇబ్బందులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

**ఈ సందర్భంగా ఆయన మానవతా హృదయంతో స్పందిస్తూ...**

నెల రోజుల ఫిజియోథెరపీ ఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు.

వైద్యానికి సంబంధించిన పూర్తి బాధ్యత తీసుకుంటానని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.

"ఏ ఆపద వచ్చినా నేనున్నా... ధైర్యంగా ఉండండి" అంటూ యువకుడికి, అతని తల్లిదండ్రులకు కొండంత మనోధైర్యాన్ని నింపారు. రమేష్‌గౌడ్ ఈ సత్వర స్పందన పట్ల తంగడిపల్లి గ్రామ ప్రజలు, యువత హర్షం వ్యక్తం చేస్తున్నారు.అధికారం అంటే ఆర్భాటం కాదు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమేనని రమేష్ గౌడ్ మరోసారి నిరూపించారని పలువురు ప్రశంసిస్తున్నారు.

## సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహ దినమే

- తెలంగాణ పోరాట చరిత్రను వక్రీకరించొద్దు
- ప్రజల త్యాగాలు, రక్తపాతాన్ని సమగ్రంగా గుర్తించాలి
- ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌని ఐలయ్య




**బయ్యారం విశాల భారతి: జిల్లా స్టాఫ్ రిపోర్టర్ :** సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రాంతానికి జరిగిన ముమ్మాటికీ విద్రోహమేనని ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య అన్నారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను వక్రీకరించకుండా వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని ఆయన సూచించారు. బయ్యారంలో సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన విద్రోహ దిన కార్యక్రమంలో గౌని ఐలయ్య పాల్గొని మాట్లాడారు. సెప్టెంబర్ 17ను కేవలం విముక్తి దినం లేదా విలీన దినంగా చూడడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజల పోరాట చరిత్రకు న్యాయం జరగాలంటే నాటి పరిణామాలను సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు. వేలాది మంది తెలంగాణ ప్రజలు రక్తం చిందించిన చారిత్రక పరిణామాలను విస్మరించరాదని అన్నారు. యూనియన్ సైన్యాలు, రజాకార్లు కలిసి కమ్యూనిస్టులు, తెలంగాణ ప్రాంత ప్రజలపై దాడులు, హత్యలు, అత్యాచారాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ప్రజల ప్రతిఘటన, త్యాగాలు, నాటి అధికార వ్యవస్థలపై సాగిన పోరాటాన్ని గుర్తుచేసుకునే రోజుగా సెప్టెంబర్ 17ను చూడాలని పేర్కొన్నారు. నైజాం పాలనలో రజాకార్ల హింస, ప్రజలపై జరిగిన దాడులతో పాటు నైజాం వ్యతిరేకంగా తెలంగాణలో సాగిన రైతాంగ, కమ్యూనిస్టు పోరాటాన్ని కూడా చరిత్రలో భాగంగా చూడాలని అన్నారు. 1948 సెప్టెంబర్‌లో భారత సైనిక చర్య అనంతరం కూడా తెలంగాణ ప్రాంతంలో పెద్ద ఎత్తున హింస చోటుచేసుకుందని పేర్కొన్నారు. తెలంగాణ నేలపై ప్రజల కోసం ప్రాణత్యాగం చేసిన దామినేని వెంకటేశ్వరరావు, కంచర బుచ్చిమల్లు వంటి పోరాట యోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వారి త్యాగాలను పక్కనపెట్టి సెప్టెంబర్ 17 చరిత్రను ఒకే కోణంలో చెప్పడం తగదని స్పష్టం చేశారు. 1948లో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన రాజకీయ ప్రక్రియను కూడా నాటి సమకాలీన పరిస్థితుల నేపథ్యంలోనే అర్థం చేసుకోవాలని ఐలయ్య అన్నారు. హైదరాబాద్‌పై భారత ప్రభుత్వ ఆధిపత్యాన్ని స్థాపించడమే ప్రధాన లక్ష్యంగా సాగిన నాటి రాజకీయ పరిణామాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. సెప్టెంబర్ 17ను కేవలం విముక్తి దినంగా పేర్కొనకుండా తెలంగాణ ప్రజల ప్రతిఘటన, త్యాగాలు, రక్తపాతం, రాజకీయ పరిణామాలను గుర్తుచేసుకునే చారిత్రక దినంగా చూడాలని ఆయన కోరారు. తెలంగాణ ప్రాంతానికి జరిగినది ముమ్మాటికీ విద్రోహమేనని గౌని ఐలయ్య పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ రామగిరి బిక్షం, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూకే పద్మ, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు తుడుం వీరభద్రం, నాయకులు ఏపూరి వీరభద్రం, నేతకాని రాకేష్, బి.రెడ్డి సంగయ్య, జరిపోతుల బుచ్చయ్య, వీరబోయిన ఐలయ్య, నిడికొండ మహేష్, ఊకే శేషు తదితరులు పాల్గొన్నారు.

## 493 వెట్‌ల్యాండ్స్ పరిరక్షణకు పకడ్బందీ చర్యలు



- ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలి
- ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి
- మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**మహబూబాబాద్,**
**జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్.**

జిల్లాలోని చిత్తడి నేలలు (వెట్‌ల్యాండ్స్), చెరువులు, కుంటలు, కెనాల్స్, ఇతర జలాశయాలను పరిరక్షించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణతో పర్యావరణ సమతుల్యతను కాపాడటంతో పాటు భూగర్భ జలాల పెంపు, జీవవైవిధ్య పరిరక్షణకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా స్థాయి చిత్తడి నేలల పరిరక్షణ కమిటీ సభ్యులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో గుర్తించిన వెట్‌ల్యాండ్స్ పరిరక్షణ, నిర్వహణ, ఆక్రమణల నివారణ తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. జిల్లా పరిధిలో గుర్తించిన చిత్తడి నేలల సరిహద్దులను వెంటనే స్పష్టంగా సర్వే చేయాలని కలెక్టర్ సూచించారు. ఆక్రమణలకు గురికాకుండా అవసరమైన ప్రాంతాల్లో ఫెన్సింగ్ ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. వెట్‌ల్యాండ్స్ విషయంలో ప్రతి శాఖ తమ పరిధిలోని సమాచారాన్ని క్రమం తప్పకుండా జిల్లా కమిటీకి అందించాలని, సంయుక్తంగా తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. చిత్తడి నేలలు పక్షులు, ఇతర జీవులకు ఆవాసాలుగా ఉండటంతో పాటు పర్యావరణ సమతుల్యత, భూగర్భ జలాల పెంపులో కీలక పాత్ర పోషిస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు. వాటి ప్రాముఖ్యతపై స్థానిక ప్రజలు, విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని రెవెన్యూ, అటవీ, నీటిపారుదల, పర్యావరణ శాఖల అధికారులను ఆదేశించారు. వెట్‌ల్యాండ్స్ పరిరక్షణ, నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా అటవీ శాఖ అధికారి మెంబర్, కన్వీనర్‌గా జిల్లా స్థాయి కమిటీ పనిచేస్తోందని అధికారులు తెలిపారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ, జడ్పీ సీఈవో, డీఆర్డీఓ, ముఖ్య ప్రణాళిక అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా మత్స్య శాఖ అధికారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి, ఎస్ఈ ఇరిగేషన్, ఈఈ కాలుష్య నియంత్రణ శాఖ, ఏడీ ల్యాండ్ రికార్డ్స్, డీడీ గ్రౌండ్ వాటర్, జిల్లాలోని ఐదు మున్సిపల్ కమిషనర్లు సభ్యులుగా మొత్తం 19 మంది కమిటీలో ఉన్నారు. జిల్లాలోని ఆకేరు తదితర ట్యాంకులు, చెరువులు, కుంటలు, కెనాల్స్‌తో పాటు వెట్‌ల్యాండ్ పరిరక్షణ పరిధిలోకి వచ్చే సుమారు 493 ట్యాంకులను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జలవనరులు కలుషితం కాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్‌కుమార్, ఐబీ ఎస్ఈ రామకృష్ణ, ఈఈ రవికుమార్, ఎఫ్‌డీఓ వెంకటేశ్వర్లు, ఏడీ సర్వే ల్యాండ్ శ్రీనివాసులు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నితీష్, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు దామోదర్ పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

- జాతీయ జెండా ఆవిష్కరణ, సేవా కార్యక్రమాలు
- ఆపరేషన్ 'పోలో' ద్వారా తెలంగాణకు నిజమైన విముక్తి లభించింది
- కడారి కల్పన ఐలయ్య యాదవ్ బిజెపి పట్టణ అధ్యక్షులు

**చౌటుప్పల్,విశాల భారతి**



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పార్టీ కార్యాలయంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు కడారి కల్పన ఐలయ్య యాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రజలకు అప్పటి కేంద్ర హోం మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో చేపట్టిన ఆపరేషన్ పోలో ద్వారా 17 సెప్టెంబర్ 1948న నిజమైన విముక్తి లభించిందని గుర్తు చేశారు. నిజాం నిరంకుశ పాలనలో, రజాకార్ల అరాచకాల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కలిగిన రోజును అధికారికంగా నిర్వహించాలని ప్రజలు ఎంతో కాలంగా కోరుకుంటున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా విమోచన దినోత్సవం నిర్వహిస్తామని హామీ ఇచ్చి విస్మరించాయని, అందుకే అభినవ సర్దార్ గా పేరు గాంచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా చొరవతో కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తూ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ఉపరాష్ట్రపతి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కార్యక్రమం చేపడుతోందని తెలిపారు. అదేవిధంగా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని 'సేవా సంకల్పం' కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని అమ్మానాన్న అనాథాశ్రమంలో కాసుల వెంకటేశం సరస్వతి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల బిక్షం గౌడ్, బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు రమణ గోని శంకరయ్య, మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, రమణ గోని దీపిక, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్, రిక్కల సుధాకర్ రెడ్డి, దిండు భాస్కర్, ఆలే చిరంజీవి, గోశిక పురుషోత్తం, నల్ల అంజయ్య, కడారి ఐలయ్య, అమృతం దశరథ, ఉప్పు ఆంజనేయులు, గుండెబోయిన వేణు, చెరుకు శివ, వరగంటి భాను ప్రకాష్, ఊదరి రంగయ్య, బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, బాతరాజు ప్రవీణ్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరంఘర్ చౌరస్తాలో టిప్పర్ లారీ బీభత్సం

- బైక్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లిన లారీ.. తండ్రి, కూతురు దుర్మరణం



**రాజేంద్రనగర్, విశాల భారతి :** ఆరంఘర్ చౌరస్తాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. మితిమీరిన వేగంతో దూసుకొచ్చిన టిప్పర్ లారీ రోడ్డుకు పక్కగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో తండ్రి, కూతురు అక్కడికక్కడే మృతి చెందారు. లారీ ఢీకొన్న అనంతరం వారిని కొంతదూరం ఈడ్చుకెళ్లడంతో వెనుక చక్రాల కింద పడి నలిగిపోయారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర విషాదం నెలకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అత్తాపూర్‌కు చెందిన ఇస్మాయిల్ ఖాన్ తన కుమార్తె బురుషాన్ బేగంతో కలిసి టీవీఎస్ చాంప్ ద్విచక్ర వాహనంపై వెళ్తున్నారు. కూతురి వివాహం మరో వారం రోజుల్లో జరగాల్సి ఉండటంతో వివాహ ఏర్పాట్ల పనుల నిమిత్తం తండ్రి, కూతురు బయటకు వచ్చినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అదే సమయంలో హయత్‌నగర్ నుంచి అత్తాపూర్ వైపు కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ లారీ ఆరంఘర్ చౌరస్తాకు చేరుకుంది. మితిమీరిన వేగంతో వచ్చిన లారీ డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం నడుపుతూ రోడ్డుకు పక్కగా వెళ్తున్న తండ్రి, కూతురు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఢీకొన్న అనంతరం కూడా లారీని ఆపకుండా కొంతదూరం వరకు వారిని ఈడ్చుకెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో లారీ వెనుక చక్రాల కింద పడి తండ్రి, కూతురు తీవ్రంగా నలిగిపోయి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. లారీ చక్రాల కింద చిక్కుకున్న మృతదేహాలను తీవ్రంగా శ్రమించి బయటకు తీశారు. అనంతరం మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు లారీ డ్రైవర్ వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేస్తున్నారు. కూతురు వివాహానికి వారం రోజులు మాత్రమే సమయం ఉండటంతో పెళ్లి పనుల్లో నిమగ్నమైన తండ్రి, కూతురు ఇలా ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబంలో పెను విషాదం నెలకొంది. పెళ్లి జరగాల్సిన ఇంట్లో విషాదం అలుముకోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. అత్తాపూర్ ప్రాంతానికి చెందిన తండ్రి, కూతురు మృతితో స్థానికంగా కూడా విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రధాని నరేంద్ర మోదీ 76వ జన్మదినం

- ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్ల పంపిణీ
- బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నవాడ రవీందర్ రెడ్డి



**విశాల భారతి ఇబ్రహీంపట్నం:** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదిన వేడుకలు యాచారం మండల పరిధిలోని నజిక్ సింగారం గ్రామంలో ఉప సర్పంచ్, బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి, మేడ్చల్ అర్బన్ జిల్లా ఇన్చార్జి వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆరోగ్యం, సంతోషం ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు. ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి తమ వంతు సహకారం అందిస్తామని అన్నారు. విద్యార్థుల సంక్షేమం, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి గ్రామ ప్రజల సేవకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ కృష్ణ , వార్డు సభ్యులు కాడారి జంగయ్య యాదవ్, బీజేపీ నాయకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలి

- శంభాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక పూజలు



**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేట్ గ్రామంలో శంబాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణనాథునికి గురువారం యూత్ సభ్యులు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా వినాయక చవితి వేడుకలు జరుపుకుంటామని యూత్ సభ్యులు తెలిపారు. భక్తిశ్రద్ధలతో పాటలు భజన కార్యక్రమాలు కోలాటాలు కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలిపారు. గణనాథుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఉండాలని ఆ గణనాథుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజార్ బిక్షపతి, యూత్ సభ్యులు కే మహేందర్,శ్రీకర్,సతీష్,ఈ మహేందర్, శివ శంకర్, నగేష్,సాయి, ఆంజనేయులు ఈ శ్రీనివాస్,బన్నీ, కుమార్, ఏ మహేందర్, సిహెచ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్‌లో ఘనంగా గణనాథుని వేడుకలు



**సికింద్రాబాద్,విశాలభారతి:** బౌద్ధనగర్ లోని వైభవ్ ఇంపీరియల్ హాల్ లో బీజేపీ మహంకాళి జిల్లా కార్యదర్శి మద్దెర్ల శ్యామ్ సుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి వద్ద పూజలు ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్, నాయకులు నోముల ప్రకాష్ రావు, గంగపుత్ర సంఘం నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. గణనాథునికి ప్రత్యేక హారతులు ఇచ్చి, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలు కుల వివక్షత

- మూఢ నమ్మకాలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు పీరియర్
- డిబిఎస్‌ఏ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి మహేష్

**విశాల భారతి ఇబ్రహీంపట్నం :** సామాజిక అసమానతలు, కుల వివక్ష, మూఢనమ్మకాలపై జీవితాంతం పోరాడిన మహనీయుడు ఈవీ రామస్వామి పెరియార్ అని డిబిఎస్ఏ జిల్లా అధ్యక్షులు కంబాలపల్లి మహేష్ అన్నారు. 147వ పెరియార్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పెరియార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ సమాజంలో వెనుకబడిన వర్గాలకు ఆత్మగౌరవం, సమానత్వం, విద్య, సామాజిక న్యాయం అందాలనే లక్ష్యంతో పెరియార్ చేసిన కృషి చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుందని అన్నారు. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా, అణగారిన వర్గాల హక్కుల కోసం విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. వంగాల విష్ణువర్ధన్, డీబీఎస్ఏ జిల్లా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ మహనీయుల చరిత్రను వాస్తవ ఆధారాలతోనే ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత రచయితలు, మేధావులు, సామాజిక వర్గాలపై ఉందన్నారు. పెరియార్, వంటి సామాజిక సంస్కర్తల ఆలోచనలను యువత అధ్యయనం చేసి సమానత్వం, సామాజిక విలువలను కాపాడేందుకు ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వినోద్,శ్రీకాంత్,ప్రణీత్ రాజ్,భూపతి భరత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేసీఆర్ పాలన రావాలి.. గిరిజన జీవితాల్లో వెలుగు నిండాలి

- గిరిజన రిజర్వేషన్ల పెంపునకు కృతజ్ఞతగా పెద్దతండాలో ర్యాలీ
- కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్

**కురవి విశాల భారతి: జిల్లా స్టాఫ్ రిపోర్టర్**




మహబూబాబాద్ జిల్లా కురవి మండలం పెద్ద తండాలో ఎస్టీ రిజర్వేషన్ పెంపు జరిగి నాలుగేళ్లు పూర్తవుతున్న సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, గిరిజనులు కృతజ్ఞత ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకురాలు సత్యవతి రాథోడ్ పాల్గొని మాట్లాడారు. పెద్దతండాలో పుట్టి పెరిగిన తనకు రాష్ట్ర మంత్రిగా పనిచేసే అవకాశం కల్పించిన కేసీఆర్‌కు పాదాభివందనం చేస్తున్నానని సత్యవతి రాథోడ్ అన్నారు. "లక్షలాది మంది గిరిజనుల జీవితాల్లో వెలుగు నింపే రిజర్వేషన్ల అమలులో నేను మంత్రిగా ఉండటం నా పూర్వజన్మ సుకృతం. ఈ జన్మంతా కేసీఆర్‌కు రుణపడి ఉంటాను" అంటూ ఆమె భావోద్వేగానికి లోనయ్యారు. తెలంగాణ చరిత్రలో తనకంటూ ఒక పేజీ ఉండేలా అవకాశం కల్పించిన కేసీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. గిరిజనుల కోసం రిజర్వేషన్లతో పాటు కొత్త గ్రామపంచాయతీల ఏర్పాటు, పోడు భూములకు పట్టాల పంపిణీ వంటి చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు.

**కాంగ్రెస్ హామీలపై విమర్శలు.**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటుతున్నా ఇచ్చిన హామీల అమలులో పురోగతి కనిపించడం లేదని సత్యవతి రాథోడ్ విమర్శించారు. గిరిజన సబ్‌ప్లాన్ అమలుపైనా ఆమె ప్రశ్నలు లేవనెత్తారు. గిరిజనులకు అందాల్సిన సబ్సిడీలు, సంక్షేమ పథకాలపై ప్రభుత్వం దృష్టి సారించాలని డిమాండ్ చేశారు.

**మానుకోట అభివృద్ధికి కేసీఆర్ సహకారం.**

మహబూబాబాద్‌లో మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్, అగ్రికల్చర్ కళాశాలల ఏర్పాటుకు కేసీఆర్ హయాంలో అవకాశం లభించిందని ఆమె తెలిపారు. గురుకుల విద్యాసంస్థలతో పాటు పీజీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారని పేర్కొన్నారు.

**కేసీఆర్‌ను మళ్లీ అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యం**

కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిగా రావాలని కోరుకుంటూ నాలుగేళ్ల క్రితం తాను పాదరక్షలు ధరించడం మానేశానని సత్యవతి రాథోడ్ తెలిపారు. వచ్చే ఎన్నికల్లో గిరిజన, ఆదివాసీలను ఐక్యం చేసి కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తానని ప్రకటించారు. "గిరిజన బిడ్డగా రాష్ట్రవ్యాప్తంగా తిరిగి గిరిజనులను ఒకతాటిపైకి తీసుకొచ్చి కేసీఆర్‌ను తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తా" అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు శ్రీరామ్, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ బిందు, సీనియర్ నాయకులు బోడ శ్రీనివాస్, ఐలి నరహరి, బాదే నాగన్నతో పాటు మహిళలు, యువకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌పై అసత్య ప్రచారాన్ని అడ్డుకోవాలి

- హమార ప్రసాద్‌పై ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు



**ఆలేరు, విశాల భారతి:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్‌పై అసత్య ప్రచారం చేస్తున్న హమార ప్రసాద్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆలేరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆలేరు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్ఐకి ఫిర్యాదు పత్రాన్ని అందజేశారు. అంబేద్కర్‌ను "కల్పిత నాయకుడు"గా పేర్కొంటూ హమార ప్రసాద్ విడుదల చేయనున్న పుస్తకాన్ని నిలిపివేయాలని, ఆయనపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కమిటీ సభ్యులు ఫిర్యాదులో కోరారు. సోషల్ మీడియా వేదికగా ఇలాంటి ప్రచారం చేయడం వల్ల రాజ్యాంగం, పార్లమెంటరీ వ్యవస్థపై ప్రజల్లో అపోహలు ఏర్పడటంతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఐక్యతకు, వారి మనోభావాలకు నష్టం కలిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బెరపాక స్వామి అధ్యక్షత వహించగా తుంగ కుమార్, కందుల నర్సింగ్ మాదిగ, ఐకంటి పౌల్, మోత్కుని అయిలయ్య, గ్వార నరేష్, సంగి స్వామి, ఎమ్‌డీ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

# కష్టకాలంలో పార్టీని కాపాడిన వారికి గుర్తింపు ఇవ్వాలి

- గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి విజ్ఞప్తి చేశారు



**(విశాల భారతి)గూడూరు సెప్టెంబర్ 17** కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలోనూ దాదాపు 20 ఏళ్లుగా పార్టీని నమ్ముకుని, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అహర్నిశలు పనిచేశాను. పార్టీ బలోపేతం కోసం ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాను. ఇప్పుడు పార్టీ అధికారంలోకి వచ్చిన వేళ మా లాంటి సీనియర్ నాయకుల కష్టాన్ని గుర్తించాలని కోరుతున్నాను. గూడూరు సొసైటీ చైర్మన్ పదవిని ఎస్సీ వర్గానికి కేటాయించి తనకు అవకాశం కల్పించాలని కత్తి స్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీ పెద్దలను కోరారు పదవికోసం కాదు.. కష్టకాలంలో పార్టీ కోసం నిలిచిన మా సేవకు గుర్తింపు కోసం అడుగుతున్నాను దీర్ఘకాలంగా పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకుల సేవలను గుర్తించి న్యాయం చేయాలని, నామినేటెడ్ పదవుల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని కోరారు.

# గూడూరు మేజర్ గ్రామపంచాయతీలో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండాను ఆవిష్కరించిన సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్



తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని గూడూరు మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మలు నాయక్ మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, వందనం సమర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రజలే పాలకులని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందని కొనియాడారు. ప్రజాపాలన దినోత్సవం అనేది ప్రజల హక్కులను, వారి భాగస్వామ్యాన్ని గౌరవించే గొప్ప రోజని అన్నారు.గూడూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, సేవలు పారదర్శకంగా అందేలా తాము నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచ్ స్పష్టం చేశారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించేందుకు వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, మరియు గ్రామ ప్రజలు కలిసికట్టుగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, చంటి స్వామి వార్డు సభ్యులు, ఇనుముల యాకాంబరం. వాంకుడోత్ శ్రీనివాస్. పద్యం వెంకన్న. చీర బోయిన కుమార్. మౌనిక. నక్క సతీష్. గుగులోత్ వినోద. పంచాయతీ కార్యదర్శి, తిరుమల. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. , ప్రభుత్వ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

# తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

**అడవిదేవులపల్లి విశాల భారతి;** తెలంగాణ గిరిజన సంఘం 4వ రాష్ట్ర మహాసభలు ఈనెల 27 28 తేదీలలో హైదరాబాద్ సంతోష్ నగర్ లో జరుగుతున్నాయని ఈ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా ఎర్ర నాయక్ కోరారు. గురువారం అడవిదేవుల పల్లి మండలంలోని గిరిజన తండాలలో తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభ పోస్టులను విడుదల చేయడం జరిగింది మరియు కొత్త నందికొండ గోనియా తండా చింతల తండా బంగారు కుంట తండాలో గిరిజన సంఘం గ్రామ కమిటీలు వేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజన హక్కులు అటవీ భూముల హక్కులు రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం తెలంగాణ గిరిజన సంఘం నిరంతరం పోరాడుతుందన్నారు రాష్ట్ర మహాసభలో గిరిజన హక్కులు భవిష్యత్ కార్యాచరణ పై చర్చించి ఉద్యమ కార్యచరణ రూపొందించినట్లు వారు తెలిపారు గిరిజన ప్రజా సంఘ నాయకులు యువత గిరిజన మహిళలు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం సీనియర్ నాయకులు ఎస్ పాపా నాయక్ రాష్ట్ర నాయకులు ఎం.వినోద్ నాయక్ జిల్లా నాయకులు హనుమంతు నాయక్ బాలు మరియు మండల మరియు గ్రామ నాయకులు బాలు నాయక్ మోతిలాల్ జబ్బర్ లక్ష్మి చందర్ మన్ని తదితరులు పాల్గొన్నారు.




# కురవిలో పేద ఎస్టీ కుటుంబం నివాస స్థలానికి ఎసరు..!

- కురవిలో పేద కుటుంబం గూటిపై అక్రమ పట్టాల కబ్జా యత్నం..!
- 50 ఏళ్లుగా ఉంటున్న ఇల్లు కూల్చేస్తామంటూ బెదిరింపులు.
- సర్వే నెంబర్ 852 అబాది భూమిని అక్రమంగా పట్టా చేసుకున్నారు
- అక్రమ పట్టాలపై విచారణ జరపాలని అదనపు కలెక్టర్‌కు బాధితుడి వేడుక

**కురవి విశాల భారతి**
**మహబూబాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్**



మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రంలో దశాబ్దాలుగా నివాసముంటున్న ఒక నిరుపేద ఎస్టీ కుటుంబానికి చెందిన నివాస స్థలాన్ని కొందరు ఏ. లక్ష్మీనారి, ఏ. సంతోష్, ఏ. వీరన్న, ఏ. సత్యం, ప్రెస్ నవీన్ అనే వ్యక్తులు అక్రమంగా పట్టాలు సృష్టించి ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. గత 50 సంవత్సరాలుగా పూరిగుడిసె వేసుకుని, ప్రస్తుతం ఇల్లు నిర్మించుకుని జీవిస్తున్న తన స్థలాన్ని కాపాడాలంటూ బాధితుడు నిమ్మశెట్టి వెంకన్న జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు.

**50 ఏళ్ల నివాసానికి ప్రభుత్వ ఆధారాలున్నా..**

కురవి 1వ వార్డుకు చెందిన ఎరుకల (ఎస్టీ) సామాజిక వర్గానికి చెందిన నిమ్మశెట్టి వెంకన్న (తండ్రి కోటయ్య) గంపలు అల్లుకుంటూ, పందులను సాదుకుంటూ జీవనం సాగిస్తున్నారు. గత యాభై ఏళ్లుగా తాము ఇదే స్థలంలో నివాసం ఉంటున్నామని, ఇందుకు నిదర్శనంగా తమ ఇంటికి ప్రభుత్వ విద్యుత్ మీటర్ కనెక్షన్, మిషన్ భగీరథ నీటి పైప్‌లైన్ కూడా ఉన్నాయని ఆయన తెలిపారు. తాము దీర్ఘకాలంగా ఇక్కడే ఉంటున్నట్లు అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు.

**అబాది భూమిని అక్రమంగా పట్టాలు సృష్టించారంటూ ఆరోపణ :**

తాము నివసిస్తున్న స్థలానికి సంబంధించి కొందరు వ్యక్తులు అబాది భూమి (ప్రభుత్వ)ని అక్రమంగా పట్టాలు పొందినట్లు తమ దృష్టికి వచ్చిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఏ. లక్ష్మీనారి, ఏ. సంతోష్, ఏ. వీరన్న, ఏ. సత్యం, ప్రెస్ నవీన్ అనే వ్యక్తులు ఈ స్థలంపై తమకు హక్కు ఉందంటూ, ఇల్లు కూల్చివేస్తామని బెదిరిస్తున్నారని కలెక్టర్‌కు సమర్పించిన దరఖాస్తులో పేర్కొన్నారు. దీనివల్ల తన కుటుంబం తీవ్ర భయాందోళనలకు గురవుతోందని వాపోయారు.

**సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయాలి :**

ప్రభుత్వ రికార్డులను, సదరు వ్యక్తులకు మంజూరైన పట్టాలను పూర్తిగా పరిశీలించి, అసలు వారికి పట్టాలు ఏ విధంగా మంజూరయ్యాయో సమగ్ర విచారణ జరపాలని వెంకన్న కోరారు. తాము నిరుపేదలమని, తమ దీర్ఘకాలిక నివాసాన్ని పరిగణనలోకి తీసుకుని తమకే నివాస హక్కు కల్పించాలని వేడుకున్నారు. అంతేకాకుండా, విచారణ పూర్తయ్యే వరకు ఎవరూ తమ ఇంటిని కూల్చివేయకుండా, ఆక్రమించకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టర్ స్పందించి తమకు న్యాయం చేయాలని బాధితుడు వినమ్రంగా ప్రార్థించారు. సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని రెవిన్యూ అదనపు కలెక్టర్ చెప్పారని తెలిపారు.

# కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం!

- లంబాడీల రిజర్వేషన్లు 6 నుంచి 10 శాతానికి పెంచిన ఘనత కేసీఆర్‌దే
- బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకుడు గుగులోతు రవినాయక్
- బీఆర్ఎస్ నాయకుడు వీరు నాయక్

**కురవి, విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్**

లంబాడీల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను గిరిజనులు జీవితాంతం మరువకూడదని బీఆర్ఎస్ యువజన రాష్ట్ర నాయకుడు గుగులోతు రవి నాయక్, బీఆర్ఎస్ నాయకుడు వీరు నాయక్ అన్నారు. కేసీఆర్ పాలన గిరిజనులకు స్వర్ణయుగం లాంటిదని పేర్కొన్నారు. లంబాడీల రిజర్వేషన్ల పెంపునకు నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా గురువారం కురవి మండలంలోని ఎలుకచెట్టుతండా, బాల్యతండా గ్రామపంచాయతీలతో పాటు బంచరాయితండలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్ల పెంపుతో గిరిజనులకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలు లభించాయని తెలిపారు. 'మా తండాలో మా రాజ్యం' అనే నినాదంతో గిరిజనులు ఏళ్ల తరబడి సాగించిన పోరాటాన్ని గుర్తించిన కేసీఆర్ రాష్ట్రవ్యాప్తంగా 3,146 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చారని అన్నారు. హైదరాబాద్ నడిబొడ్డున బంజారాహిల్స్‌లో బంజారా భవన్ నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాష్ట్రంలో సుమారు నాలుగు లక్షల ఎకరాలకు పైగా పోడు భూములకు పట్టాలు అందించి గిరిజన కుటుంబాలకు భరోసా కల్పించారని తెలిపారు.



గిరిజనుల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని కల్యాణలక్ష్మి వంటి పథకాలను అమలు చేశారని చెప్పారు. తాగునీటి కోసం కిలోమీటర్ల దూరం నడిచే గిరిజన మహిళల కష్టాలను గుర్తించి మిషన్ భగీరథ ద్వారా తండాలకు తాగునీరు అందించే చర్యలు చేపట్టారని అన్నారు. వ్యవసాయ మార్కెట్లలో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించడంతో పాటు మద్యం దుకాణాల్లో ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా కేసీఆర్ ప్రభుత్వానిదేనని రవినాయక్ అన్నారు. సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని తెలిపారు. చేవెళ్లలో ప్రకటించిన ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేయకుండా ప్రభుత్వం జాప్యం చేయడం తగదని ఆయన అన్నారు. సేవాలాల్ కార్పొరేషన్‌కు ఇప్పటివరకు స్పష్టమైన కార్యాచరణ లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టీ, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు దారి మళ్లిస్తున్నారని ఆరోపిస్తూ, గిరిజనుల సంక్షేమానికి కేటాయించిన నిధులను పూర్తిస్థాయిలో వారి అభివృద్ధికే వినియోగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బంచరాయితండ గ్రామ నాయకులు ఈర్ష్య, సూర్య, సునిల్, శ్యాం నాయక్, అరవింద్, ఎలుకచెట్టుతండా గ్రామ సర్పంచ్ మాలోత్ రమేష్ నాయక్, బాల్యతండా గ్రామ సర్పంచ్ బానోత్ సునీత రాందాస్, ఉపసర్పంచ్ బానోత్ యాకయ్య, వార్డు సభ్యులు, తండా పెద్దలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా బీజేవైఎం రక్తదాన శిబిరం

**విశాల భారతి, ఇందల్వాయి :** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ఇందల్వాయి మండల కేంద్రంలోని అందరి గ్రామంలో బీజేవైఎం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. బీజేవైఎం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సుమారు 100 మంది యువకులు రక్తదానానికి ముందుకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు కులాచారి దినేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రజాసేవలో సుదీర్ఘకాలంగా కొనసాగుతూ దేశానికి అనేక సేవలు అందించారని పేర్కొన్నారు. మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడవచ్చని, యువత స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమని కార్యక్రమ నిర్వాహకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ విలీన దినోత్సవం

**కురవి విశాల భారతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్;** తెలంగాణ విలీన దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవి సీపీఐ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ పతాకానికి వందనం చేసి తెలంగాణ విలీన దినోత్సవ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ టౌన్ కార్యదర్శి తుర్క రమేష్, దూదికట్ల సారయ్య, బొల్లం ఉప్పలయ్య, కలగూర నాగరాజు, బొడ్డు ఉదయ్, నిలుగొండ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్న చంద్రపురి కాలనీలో వాసులు



**మునుగోడు విశాల భారతి ;** గణేష్ నవరాత్రుల సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో చంద్రపురి కాలనీలో వాసులు గురువారం గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని గణనాథుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కల శంకర్ యాదవ్ యాదయ్య అంజయ్య కైలాస్ పురుషోత్తం సుధాకర్ వెంకన్న కిరణ్, వెంకన్న అండాలు మంగమ్మ పూజిత కృష్ణవేణి అరుణ మంగమ్మ ప్రియాంక లావణ్య సుజాత ఘనంగా నిర్వహించిన గణేష్ కమిటీ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం

- జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్



**కురవి, విశాల భారతి ) జిల్లా స్టాఫ్ రిపోర్టర్;** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని కురవి మండలం బంచరాయితండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాదావత్ కమ్లి పుల్య నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సెప్టెంబర్ 17ను తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు మరింతగా చేరాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన దినోత్సవాన్ని గ్రామ ప్రజలందరూ ఐక్యంగా నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భుక్యా కల్పన భరత్, గ్రామ పంచాయతీ కార్యదర్శి ఉష, గ్రామ పార్టీ అధ్యక్షుడు లూనావత్ విజయ్ నాయక్, నాయకులు రంజిత్ నాయక్, వార్డు సభ్యులు విజయ్ నాయక్, ఇతర వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జెడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా జాతీయ హిందీ భాషా దినోత్సవం

- విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, ఉపన్యాస పోటీలు నిర్వహించిన హిందీ ఉపాధ్యాయుడు సత్యనారాయణ
- సొంత ఖర్చులతో బహుమతులు, భోజన ఏర్పాట్లు




**ఆలేరు, విశాల భారతి:** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గొలనుకొండలో జాతీయ హిందీ భాషా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సెప్టెంబర్ 14న హిందీ దినోత్సవం ఆదివారం రావడంతో పాఠశాలలో గురువారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హిందీ భాషా ఉపాధ్యాయులు ఎస్.ఏ. హిందీ పూల సత్యనారాయణ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సత్యనారాయణ సొంత ఖర్చులతో బహుమతులను అందజేశారు. విద్యార్థుల కోసం భోజన ఏర్పాట్లు కూడా చేశారు. అనంతరం హిందీ భాష ప్రాముఖ్యత, గొప్పతనం, దేశ సమైక్యతలో హిందీ భాష పాత్ర గురించి సత్యనారాయణ విద్యార్థులకు వివరించారు. హిందీ భాషపై విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సత్యనారాయణను అభినందించారు. విద్యార్థుల కోసం సొంత ఖర్చుతో కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రోత్సహిస్తున్న ఆయన వంటి ఉపాధ్యాయుడు తమ పాఠశాలలో ఉండటం పాఠశాలకు గర్వకారణమని ప్రధానోపాధ్యాయులు కొనియాడారు.

# పురపాలక సంఘంలో "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాలు ప్రారంభం

- ప్రజాప్రతినిధులు,అధికారులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ
- ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపు
- మోగుదాల పావని రమేష్ గౌడ్ మున్సిపల్ చైర్ పర్సన్




**చౌటుప్పల్ విశాల భారతి:** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలో "స్వచ్ఛతా హీ సేవా" కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్‌గౌడ్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘనంగా ప్రారంభించారు. సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నిర్వహించే ప్రత్యేక స్వచ్ఛతా కార్యక్రమాలను ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, చౌటుప్పల్ పట్టణ ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛత సంకల్పం తీసుకొని ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని, భావి తరాలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించే బాధ్యత మనందరిపై ఉందని గుర్తు చేశారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్ మాట్లాడుతూ, పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు 'స్వచ్ఛ వారియర్లు'గా మారి, తమ వార్డులను పరిశుభ్రతలో ప్రథమ స్థానంలో నిలిపేలా బాధ్యత తీసుకోవాలని కోరారు. అనంతరం ప్రజాప్రతినిధులు, అధికారులతో స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ప్రజా నాయకులు, మున్సిపల్ అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంపీ బలరాం నాయక్ సహకారంతో సీఎం ఆర్ చెక్కుల పంపిణీ చేసిన

- మాజీ ఎంపీపీ సర్పంచ్ సునావతు రమేష్ నాయక్

**(విశాల భారతి)గూడూరు సెప్టెంబర్17;** గురువారం గూడూరు మండలం పరిధిలోని దామరవంచ గ్రామానికీ చెందిన సునావతు సుజాత అనే వ్యక్తి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 26000 వెయ్యిల రూపాయల చెక్కు అందచేయడం జరిగింది అదేవిధంగా కోబాల్ తండా గ్రామానికీ చెందిన భూక్య మంగీలాకు కూడ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు 26000 వెయ్యిల రూపాయల చెక్కు అందచేయడం జరిగింది కావున ఈ కార్యక్రమంల ముఖ్య నాయకులు పాల్గొనడం జరిగింది

## ఎలమంచిలి తండాలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**మరిపెడ విశాల భారతి:** ఎలమంచిలి తండా: ఎలమంచిలి తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బానోత్ బద్రు నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు .ఈ సందర్భంగా సర్పంచ్ బద్రు నాయక్ మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం రాష్ట్ర ప్రజలకు ఎంతో ప్రాముఖ్యత కలిగిన రోజని అన్నారు. తెలంగాణ స్వేచ్ఛ కోసం పోరాడిన యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. వారి పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజలు, గ్రామ పెద్దలు, యువత జాతీయ జెండాకు వందనం చేసి తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ తాజుద్దీన్, అంగన్వాడీ టీచర్లు భద్రమ్మ ,సరిత, ప్రముఖ జర్నలిస్టు ప్రవీణ్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో మహిళా భద్రతపై అవగాహన సదస్సు

- **రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న షీ టీమ్స్**
- **జి.మన్మధ కుమార్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్**



**చౌటుప్పల్,విశాల భారతి:** మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలోని దివిస్ లాబరేటరీస్ కంపెనీ వద్ద బుధవారం మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జి.మన్మధ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై వివరంగా అవగాహన కల్పించారు.

**ఇన్స్పెక్టర్ మన్మధ కుమార్ మాట్లాడుతూ..**

మహిళలు పని ప్రదేశాల్లో, ప్రయాణాల్లో ఎదుర్కొనే సమస్యలు, వేధింపులను ఎలా ధైర్యంగా ఎదుర్కోవాలో వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళల రక్షణ కోసం ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన పలు సేవల గురించి తెలిపారు. అత్యవసర పోలీస్ సేవల కోసం డయల్ 100, 112,మహిళా హెల్ప్ లైన్ 181,చైల్డ్ హెల్ప్ లైన్ 1098,రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా పనిచేస్తున్న షీ టీమ్స్ , భరోసా కేంద్రం మహిళలు ఎటువంటి భయాందోళనలకు గురికాకుండా తమ సమస్యలను నేరుగా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఫిర్యాదుదారుల వివరాలు పూర్తి గోప్యంగా ఉంచబడతాయని ఇన్స్పెక్టర్ భరోసా ఇచ్చారు. సైబర్ నేరాల పట్ల, సోషల్ మీడియాలో అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివిస్ లాబరేటరీస్ యాజమాన్యం, సిబ్బంది మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతా దినోత్సవ బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ

- **ప్రజాస్వామ్య విలువలు, సామాజిక ఐక్యతను కాపాడుకోవాలి: మాజీ మంత్రి సత్యవతి రాథోడ్**



**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్;** సెప్టెంబర్ 17 జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక ఐక్యత ప్రాధాన్యతను నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ముత్యం వెంకన్న, మహబూబ్ పాషా, రాష్ట్ర బీఆర్ఎస్ యువ నాయకులు గుగులోత్ శ్రీరామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17, 1948 తెలంగాణ సమాజం ప్రజాస్వామ్య పరిపాలనా దశలోకి పరివర్తన చెందిన చారిత్రక రోజని అన్నారు. సువిశాల భారతదేశంలో తెలంగాణ అంతర్భాగంగా మారిన ఈ చారిత్రక సందర్భాన్ని స్మరించుకుంటూ జాతీయ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక ఐక్యతను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రజల మధ్య సోదరభావం, ఐక్యత, సమైక్యత మరింత బలపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలందరికీ జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని మోదీ చిత్రపటాన్ని బహుకరించిన బీజేపీ శ్రేణులు



**దేవరుప్పుల విశాల భారతి ;** ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా దేవరుప్పుల మండలం పెద్దమడూర్ గ్రామపంచాయతీ కార్యాలయానికి బీజేపీ నాయకులు ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటాన్ని బహుకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయానికి ప్రధాని చిత్రపటాన్ని అందజేయడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుబ్బ రాజశేఖర్ గౌడ్, పెద్దగౌని రాజు, కారుపోతుల అశోక్, సంగి రాజు, కారుపోతుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

- **కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దావెరా అనిల్ కుమార్**



**దేవరుప్పుల విశాల భారతి ;** మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనుముల నర్సయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావెరా అనిల్ కుమార్ అన్నారు. నర్సయ్య స్వగృహానికి వెళ్లిన అనిల్ కుమార్ ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా అనిల్ కుమార్ మాట్లాడుతూ నర్సయ్య కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన సీనియర్ నాయకుడని అన్నారు. మాజీ ఎంపీపీగా దేవరుప్పుల మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. పార్టీ కోసం ఆయన చేసిన సేవలు, నాయకులు, కార్యకర్తలకు అందించిన సహకారం ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. నర్సయ్య మృతి మండల కాంగ్రెస్ పార్టీకి, పార్టీ శ్రేణులకు తీరని లోటని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.నర్సయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యం కలగాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, ఉప్పుల సురేష్ బాబు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇనుముల బిక్షపతి, గోపు సుధాకర్ రెడ్డి, గుగులోతు రాజేందర్, రాజయ్య, అంజయ్య, రమణాచారి, వార్డు సభ్యులు ఎడెల్లి శ్రీను, ఇనుముల ప్రకాష్, సురేష్, అఖిల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో వేగం పెంచాలి

- **అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.**
- **నిర్మాణం పూర్తయిన ఇళ్లకు వెంటనే బిల్లులు మంజూరు చేయాలి**
- **ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి**
- **జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్**

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్**



జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ అధికారులను ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి, ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని సూచించారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె. అనిల్ కుమార్, ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, హౌసింగ్ పీడీ పురుషోత్తంతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూరి గుడిసెల్లో నివసిస్తున్న అర్హులైన కుటుంబాలను గుర్తించి, వారికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణంపై అవగాహన కల్పించాలని, నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకున్న ఇళ్లకు సంబంధించిన బిల్లులను వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. రెండు పడక గదుల ఇళ్ల నిర్మాణంపై కూడా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**హెల్మెట్ ధరించడం ప్రతి ఒక్కరి బాధ్యత.**

రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు సైతం బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కలెక్టర్ స్నేహ శబరిష్ సూచించారు. ముఖ్యంగా హౌసింగ్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్లు, సిబ్బంది క్షేత్రస్థాయి పర్యటనలకు ద్విచక్ర వాహనాలపై వెళ్లే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా హౌసింగ్ శాఖకు చెందిన 22 మంది ఉద్యోగులకు హెల్మెట్లను కలెక్టర్ పంపిణీ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే రోడ్డు భద్రతపై అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించి తమతో పాటు కుటుంబ సభ్యుల భద్రతను కాపాడుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు అబ్దుల్ హకీమ్, రాజన్న, అసిస్టెంట్ ఇంజినీర్లు, హౌసింగ్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికీ విద్రోహమే

- **ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరించొద్దు**
- **చారిత్రక వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**
- **సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న**

**మహబూబాబాద్ జిల్లా విశాల భారతి స్టాఫ్ రిపోర్టర్**



సెప్టెంబర్ 17 విమోచన కాదు, విముక్తి కాదు, విలీనం కూడా కాదని, ముమ్మాటికీ విద్రోహ దినమేనని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మండల వెంకన్న అన్నారు. చారిత్రక పరిణామాలను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా, నాటి సామాజిక, రాజకీయ పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో "సెప్టెంబర్ 17 విమోచన కాదు.. విలీనం కాదు.. ముమ్మాటికీ విద్రోహమే" అనే అంశంపై సదస్సు నిర్వహించారు. పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ సూర్యం అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను ప్రజలు వాస్తవిక దృక్పథంతో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతాంగ పోరాటాలు, ప్రజా ఉద్యమాల చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించే ప్రయత్నాలను వ్యతిరేకించాలని ఆయన అన్నారు. చారిత్రక వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ప్రజా ఉద్యమ శక్తులపై ఉందన్నారు. అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గౌని ఐలయ్య మాట్లాడుతూ తెలంగాణ ప్రజల పోరాట చరిత్రను, రైతాంగ ఉద్యమాల పాత్రను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజా పోరాటాల చరిత్రను వక్రీకరించే ప్రయత్నాలను వ్యతిరేకిస్తూ, వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సదస్సులో పలువురు నాయకులు సెప్టెంబర్ 17 చారిత్రక నేపథ్యంపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజా ఉద్యమాల చరిత్రను అధ్యయనం చేసి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జడ సత్యనారాయణ, గుజ్జు దేవేందర్, పార్టీ జిల్లా నాయకులు కామ్రేడ్ హాలావత్ లింగన్న, ఎస్. పుల్లయ్య, శ్రీశైలం, జి. సక్రు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వత కోటేశ్, శివారపు శ్రీధర్, పీవైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, పీఓడబ్ల్యూ నాయకులు ఊకె పద్మ, గుజ్జు కృష్ణవేణి తదితరులతో పాటు సుమారు 100 మంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్ లో ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి

- **సృష్టికి మూలమైన విశ్వకర్మలు నేటికీ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారు**
- **పంతంగి మదనాచారి శ్రీ విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు**

**చౌటుప్పల్, విశాల భారతి:**



చౌటుప్పల్ పురపాలక పరిధిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో శ్రీ శ్రీ శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. శ్రీ విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మనుమయ సంఘం అధ్యక్షులు మదనాచారి మాట్లాడుతూ.. సృష్టికి మూలమైన విశ్వకర్మలు నేటికీ అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విశ్వకర్మల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా విశ్వకర్మ ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే వృత్తిపై ఆధారపడిన విశ్వకర్మలకు పూచీకత్తు లేకుండా రూ.2 లక్షల వరకు రుణ సదుపాయం కల్పించాలని, 50 ఏళ్లు నిండిన ప్రతి విశ్వకర్మకు నెలవారీ పింఛన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మొగుదల పావని రమేష్ గౌడ్, 14వ వార్డు కౌన్సిలర్ ఊడుగు జ్యోతి రమేష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మనుమయ సంఘ గౌరవ అధ్యక్షులు శానకొండ రాజు చారి, ప్రధాన కార్యదర్శి పగిడోజు శశిభూషణ్ చారి, కోశాధికారి పోలోజు సత్యనారాయణ చారి, స్వర్ణకార సంఘం జిల్లా కార్యదర్శి కొండోజు సంతోష్ కుమార్, జిల్లా విశ్వకర్మ ఉపాధ్యక్షులు బొల్లోజు రవికుమార్ చారి, నాయకులు ముటుకోలోజు శ్రవణ్ కుమార్, దేవరకొండ నరసింహ చారి, పోలోజు పాండు చారి, పోలోజు నాగేష్ చారి, రాచకొండ శ్రీనివాస్ చారి, పంతంగి శివకుమార్ చారి, దానోజు వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు. పురోహితులు రాచకొండ భాస్కరాచార్యులు, రాజపేట యాదగిరి చారి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బాసర ఆర్జీయూకేటి క్యాంపస్‌లో ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు



**విశాలభారతి, బాసర :** రాజీవ్ గాంధీ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విశ్వవిద్యాలయం బాసర ట్రిబుల్ ఐటీ లు ఘనంగా ప్రజా పాలన దినోత్సవం నిర్వహించారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకుని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బాసరలోని రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ ట్రిపుల్ ఐటీ బాసర క్యాంపస్‌లో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ పరిపాలనా భవనం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ ముఖ్య అతిథిగా హాజరై త్రివర్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆవరణలో హాజరైన అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు జాతీయ పతాకానికి సగౌరవంగా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జాతీయ గీతం, జాతీయ గేయం, తెలంగాణ రాష్ట్ర గీతాలను శ్రద్ధాభక్తులతో ఆలపించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ రాష్ట్ర స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో వీరులు చేసిన అమూల్యమైన బలిదానాల ఫలితంగానే నేటి స్వేచ్ఛా వాతావరణం సిద్ధించిందని కొనియాడారు. విద్యార్థులు ఈ స్వేచ్ఛను సద్వినియోగం చేసుకుంటూ, క్రమశిక్షణతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాలకు ఎదగాలని, సమాజానికి, దేశాభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## గృహహింస,బాలకార్మిక వ్యవస్థపై సమిష్టి పోరాటం అవసరం

- **చౌటుప్పల్ చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్**



**చౌటుప్పల్,విశాల భారతి:** సమాజంలో గృహహింస, బాలకార్మిక వ్యవస్థను రూపుమాపేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్‌గౌడ్ పిలుపునిచ్చారు. సార్ప్ (సొసైటీ ఫర్ యాక్షన్ విత్ రూరల్ పూర్) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గృహహింస నివారణ, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన మరియు లింగ సమానత్వంపై ఏర్పాటు చేసిన ప్రత్యేక అవగాహన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యాడ రజిని కూడా ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. మహిళలు, పిల్లల రక్షణే సమాజ ప్రగతికి పునాది అని అన్నారు. గృహహింస బాధితులకు అండగా నిలవడం, పిల్లలను బాలకార్మికులుగా మార్చకుండా చదువు వైపు మళ్లించడం మనందరి బాధ్యత అని స్పష్టం చేశారు. ఇందుకోసం ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాలని కోరారు. ఎన్జిఓ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రమీల మాట్లాడుతూ.. మహిళలు, పిల్లల హక్కుల పరిరక్షణకు పోక్సో చట్టాలపై అవగాహన చాలా అవసరమని, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతోనే బాలకార్మిక వ్యవస్థను అట్టడుగు స్థాయి నుండి నిర్మూలించగలమని వివరించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు చింతల ఉమామహేశ్వరి సాయిలు, పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యురాలు శ్రీమతి షేక్ నాజ్ బేబీ, పోచంపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కర్నాటి వరలక్ష్మి, రాపోలు కావ్య, సూర్యపల్లి రాధిక, యస్ఏఆర్పి రిసోర్స్ పర్సన్ వినీల, సంస్థ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రజా పాలన (విమోచన) దినోత్సవ వేడుకలు

- **నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి ప్రజలు సాయుధ పోరాటం చేశారు**
- **సుర్వి మల్లేష్ గౌడ్ సర్పంచ్,ఫోరం చౌటుప్పల్ మండల అధ్యక్షులు**



**చౌటుప్పల్,విశాల భారతి:** నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణ విముక్తి పొందిన చారిత్రాత్మక దినాన్ని పురస్కరించుకుని అంకిరెడ్డిగూడెం గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం (విమోచన దినోత్సవం) వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ సుర్వి మల్లేష్ గౌడ్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. అనంతరం విమోచన పోరాటంలో అమరులైన వీరులకు నివాళులర్పించారు.

**సెప్టెంబర్ 17 విశిష్టత:**

1947లో భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ సంస్థానం స్వతంత్రంగానే ఉండాలని ప్రయత్నించింది. రజాకార్ల దురాగతాలను, నిజాం నిరంకుశత్వాన్ని ఎదిరించి ప్రజలు సాయుధ పోరాటం చేశారు. అప్పటి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో భారత ప్రభుత్వం 'ఆపరేషన్ పోలో' చేపట్టి 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారత యూనియన్ లో విలీనం చేసింది. ఆ రోజే తెలంగాణ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్యం లభించిన రోజు. ఈ చారిత్రక ఘట్టానికి గుర్తుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా సెప్టెంబర్ 17న ప్రజా పాలన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వలందాస్ మహేష్ గౌడ్, పాలకవర్గ సభ్యులు బత్తుల అనూష మహేష్ గౌడ్, పాలెం వెంకటేశం గౌడ్, ముద్దం లింగస్వామి గౌడ్, దొడ్ల అండాలు సెట్టయ్య గౌడ్, దండుగల వెంకటేశం, పంచాయతీ కార్యదర్శి గంగాపురం పాండుగౌడ్, ఉపాధ్యాయులు దశరథ, నల్ల జయప్రద, సప్పిడి కల్పన, బొల్లు అండాలు, పర్ని శ్రీధర్ రెడ్డి, మోడం కృష్ణయ్య, యాట మహేందర్, దండుగల జంగయ్య, దండుగల నాగరాజు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా రెండవసారి పాలకుర్తి శ్రీకాంత్ ఎన్నిక





**తిరుమలగిరి, విశాల భారతి :** తెలంగాణ సాంస్కృతిక సారధి ఉద్యోగుల సంఘం సూర్యాపేట జిల్లా కార్యవర్గ కమిటీ ఎన్నిక గురువారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన సాంస్కృతిక సారధి గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ ను జిల్లా అధ్యక్షుడిగా, ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వేణును ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లాలోని సాంస్కృతిక సారధి కళాకారుల సమస్యల పరిష్కారం కోసం సంఘం కృషి చేస్తుందని, రాష్ట్రస్థాయిలో హక్కుల సాధన కోసం మా జిల్లా కమిటీ ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతుందని, కళాకారుల కష్టసుఖాల్లో తోడుగా నిలిచి, వారికి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శిగా మేడిపల్లి వేణు,గౌరవ అధ్యక్షులుగా వెన్నెల నాగరాజు, ఉపాధ్యక్షులు ఈర్ల సైదులు, కోశాధికారి పాక ఉపేందర్. సహాయ కార్యదర్శి నెమ్మాది స్రవంతి, ప్రచార కార్యదర్శి పోతరాజు శిరీష,గౌరవ సలహాదారులు, కుందమల్ల నాగలక్ష్మి, టీం లీడర్స్, గంట బిక్షపతి, గౌరవ సభ్యులు గడ్డం ఉదయ్, మాగి శంకర్, పల్లెల రాము, పల్లెల లక్ష్మణ్, చల్లా లక్ష్మి, మద్దిరాల మంజుల,ములకలపల్లి మల్లమ్మ, సిరిపంగి రాధ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

**దేవరుప్పుల విశాల భారతి ;** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా దేవరుప్పుల మండల పోలీస్ స్టేషన్‌లో స్థానిక ఎస్సై ఊర సృజన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించి, జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు.ఈ సందర్భంగా ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ మండల ప్రజలకు ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీపడేది లేదని, ప్రజలకు చేరువగా ఉంటూ పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజల భద్రతకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు.

# విద్యుత్ కోతలతో రైతులపై తీవ్ర భారం

- 8 గంటల విద్యుత్ సరఫరాలోనూ గంటల తరబడి కోతలు
- వెంటనే పునరుద్ధరించాలి
- లేకపోతే రైతులతో కలిసి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట భారీ ధర్నా
- మడ్డి సురేష్ సిపిఎం పార్టీ కురుమిద 8వ వార్డు సభ్యులు

**విశాల భారతి ఇబ్రహీంపట్నం**





తీవ్రమైన ఎండల సమయంలో విద్యుత్ కోతలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం పార్టీ కురుమిద్ద గ్రామ కార్యదర్శి, 8వ వార్డు సభ్యులు మడ్డి సురేష్ అన్నారు. గతంలో రైతులకు 24 గంటల విద్యుత్ అందుబాటులో ఉండేదని, ఆ తర్వాత 12 గంటలకు, ప్రస్తుతం 8 గంటలకు పరిమితం చేశారని తెలిపారు. అయితే ప్రస్తుతం 8 గంటల సరఫరాలో కూడా మధ్యలో ఒకటి, రెండు గంటల పాటు కోతలు విధిస్తుండటంతో, వాస్తవంగా రైతులకు అందుతున్న విద్యుత్ మరింత తగ్గిపోతోందని అన్నారు. కొన్ని సందర్భాల్లో 6 గంటలకు కూడా సరఫరా పరిమితమవుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో వరిపంటలు ఎండిపోతున్నాయని, పాడి పశువులకు నీటి సమస్యలు ఏర్పడుతున్నాయని, రైతులు తీవ్ర ఆర్థిక నష్టాన్ని ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడిందని మడ్డి సురేష్ పేర్కొన్నారు.

**ధర్నా హెచ్చరిక**

రైతుల సహనాన్ని పరీక్షించవద్దని విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరిస్తున్నాం. వెంటనే విద్యుత్ కోతలను నిలిపివేసి, వ్యవసాయానికి నిర్ణీత సమయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలి. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే కురుమిద్ద గ్రామంలోని రైతులను సమీకరించి, సీపీఎం ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని అవసరమైతే రైతులతో కలిసి వరుస ఆందోళన కార్యక్రమాలు చేపట్టి, సమస్య పరిష్కారమయ్యే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం. రైతుల పంటలు ఎండిపోతుంటే అధికారులు మౌనంగా ఉండటం సరికాదు. విద్యుత్ కోతల వల్ల ఒక్క రైతు కూడా నష్టపోకుండా తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతుల డిమాండ్లను పట్టించుకోకపోతే రానున్న రోజుల్లో జరిగే ఆందోళనలకు విద్యుత్ శాఖ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు.

## కృష్ణనగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం

- నాణ్యతలో రాజీ పడొద్దని కాంట్రాక్టర్‌కు కాంగ్రెస్ నాయకుడు గోకరి సురేష్ గౌడ్ సూచన



**రాజేంద్రనగర్, విశాల భారతి :** ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ సహకారంతో కిస్మత్‌పూర్ 122వ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. కాలనీవాసుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోకరి సురేష్ గౌడ్ నిర్మాణ పనులను పరిశీలించారు. రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని కాంట్రాక్టర్‌ను హెచ్చరించారు. ప్రజాధనంతో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. కాలనీలో రోడ్డు సౌకర్యం మెరుగుపడటంతో స్థానికులకు రాకపోకలు సులభతరం కానున్నాయని తెలిపారు. పనులను నిర్ణీత ప్రమాణాల మేరకు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు సుభాష్ రెడ్డి, వెంకటేశ్వరరావు, వేణు గోపాలరావు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు. సీసీ రోడ్డు పనులు మంజూరు చేసి ప్రారంభించేందుకు సహకరించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌తో పాటు మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత, గోకరి సురేష్ గౌడ్‌లకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా

- 10వేల రూపాయలు ఆర్థిక సహాయం: మాజీ సర్పంచ్ డా: రాజునాయక్



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** యాచారం మండలం పరిధిలోని నందివనపర్తి గ్రామానికి చెందిన నారోజు భారతమ్మ గత కొద్దీ రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ డా. రాజునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ఖర్చుల నిమిత్తం కోసం 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతమ్మ కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా తన సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జెనిగే శ్రీశైలం, 5వ వార్డు సభ్యులు, 6వ వార్డు సభ్యులు నిత్తి బీరప్ప, 8వ వార్డు సభ్యులు కొండాపురం సుష్మ శ్రీశైలం, 10వార్డు సభ్యులు మూలి రమేష్ మరియు గ్రామస్తులు పంది నర్సింహా, కందికంటి రాందాస్,కొంగరి బిక్షపతి, గుండ్రపల్లి బుగ్గరాములు,ముచర్ల జంగయ్య,కొంగరి యాదయ్య,నారోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏసీబీ ట్రాప్‌తో కీసరలో సంబరాలు

- కీసర పోలీస్ స్టేషన్ ముందు టపాకులు కాల్చిన కాంగ్రెస్ నాయకులు




**కీసర,విశాల భారతి:** కీసర పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు చేపట్టిన చర్యలు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీశాయి.పీడీఎస్ బియ్యం కేసుకు సంబంధించి రూ.5 లక్షలు లంచం తీసుకుంటున్న ఎస్ ఐ జ్ఞానేందర్ రెడ్డిని ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న విషయం తెలిసిందే.ఈ వ్యవహారంలో కీసర సీఐ ఆంజనేయులు పాత్రపైనా ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు.ఈ నేపథ్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కీసర పోలీస్ స్టేషన్ ఎదుట బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.ఏసీబీ చర్యలను స్వాగతిస్తూ వారు నినాదాలు చేసినట్లు సమాచారం.పోలీస్ స్టేషన్ ఎదుట కొద్ది సేపు సందడి వాతావరణం నెలకొంది.కాగా,లంచం వ్యవహారంపై ఏసీబీ అధికారులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.ఈ సంధర్బంగా కాంగ్రెస్ నాయకుడు పంబాల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో గతంలో పని చేసిన కొందరు ఇప్పుడు ఆయన పేరు మొత్తం బాధునం చేస్తున్నారు అని అన్నారు.

## యాచారంలో తెలంగాణ విమోచన దినోత్సవం

- జెండా ఆవిష్కరించిన బిజెపి మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్



**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా యాచారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణకు స్వాతంత్ర్యం లభించేందుకు కృషి చేసిన భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రి, అప్పటి హోం మంత్రి సర్దార్ వల్లభభాయ్ పటేల్ సేవలను, ఆయన తీసుకున్న సాహసోపేతమైన నిర్ణయాలను కొనియాడారు. తదనంతరం ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా మండల కేంద్రంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ రాముని మోడీకి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా కోశాధికారి తాండ్ర రవీందర్, బీజేపీ సీనియర్ నాయకులు గొల్లపల్లి జంగయ్య గౌడ్, నడుకుడి కృష్ణ, నాయిని పాండురంగ రెడ్డి, విష్ణుమూర్తి పంతులు, ఏడల్లి సత్తయ్య, మండల పార్టీ ఉపాధ్యక్షులు పల్లపు నరేష్, ప్రధాన కార్యదర్శులు కొండాపురం నాగరాజు, కుంచారం సందీప్ రెడ్డి, కార్యదర్శులు బొడ్డు భాషయ్య, సాటు మల్లేష్, బీజేవైఎం నాయకులు జెల్లా శ్రీనాథ్ గౌడ్, మేకం ఐలేష్, బన్నే శివ, మస్కు కుమార్, జపాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాడు బావి బతుకమ్మ ఘాట్‌గా పునరుద్ధరణకు భూమిపూజ

- చారిత్రక ప్రదేశాల పరిరక్షణకు చర్యలు: సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్



**రాజేంద్రనగర్, విశాల భారతి :** నర్కుడ గ్రామంలో అతి పురాతనమైన గాడు బావిని బతుకమ్మ ఘాట్‌గా పునరుద్ధరించేందుకు గురువారం గ్రామ సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో భూమిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చారిత్రక గుర్తింపుగా నిలిచిన గాడు బావిని అభివృద్ధి చేసి, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలు, గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా ఘాట్‌ను అందంగా తీర్చిదిద్దేందుకు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ.. గ్రామంలోని పురాతన కట్టడాలు, చారిత్రక ప్రదేశాలను పరిరక్షించడంతో పాటు వాటిని ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గాడు బావిని బతుకమ్మ ఘాట్‌గా అభివృద్ధి చేయడం ద్వారా మహిళలు పండుగ సందర్భంగా బతుకమ్మలను పేర్చేందుకు, పూజలు నిర్వహించేందుకు అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నీరటి మహేష్, వార్డు సభ్యులు చౌట రాజు, కనకమామిడి విష్ణు, బుర్కుంట నాగరాజు, పర్వతం వినోద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తొంట అశోక్, గూడెపు లక్ష్మణ్, పులిమామిడి శ్రీకాంత్‌తో పాటు పలువురు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ వైస్ చైర్మన్

**విశాల భారతి, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో శివమిత్ర గణేష్ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమంలో గురువారం నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న శివమిత్ర గణేష్ మండలి సభ్యులను అభినందించారు. అంతకుముందు మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి వినాయకునికి ప్రత్యేక పూజలు చేపట్టగా వినాయక కమిటీ సభ్యులు గణేష్ చక్రవర్తి ను శాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఎస్పీ రాజు, రాఘవేంద్ర చారి, నాయకులు సిరికొండ శ్రీనివాస్, లక్కాకుల వంశీ, పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాల భారతి :** విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధి శాంతి నగర్‌లో ఉన్న శ్రీ విరాట్ విశ్వకర్మ దేవాలయంలో గురువారం విశ్వకర్మ యజ్ఞాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై విశ్వకర్మ భగవానుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ సమాజంలోని ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. విశ్వకర్మ భగవానుడి ఆశీస్సులతో సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, ఐక్యత నెలకొని ప్రతి ఒక్కరి జీవితాల్లో అభివృద్ధి, సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. విశ్వకర్మ సమాజం ఆధ్యాత్మిక, సామాజిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన యజ్ఞంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, మాధవ చారి, చారి, రాంపల్లి రవీందర్ చారి, గ్యానేశ్వర్ చారి, నరేధర్ చారి, వెంకట చారి, మహేష్ చారి, శివ చారి, రమేష్ చారి, చందీశ్వర్ చారి, సంతోష్ చారి, ఆంజనేయులు చారి, అభిలాష్ చారితో పాటు ఆలయ కమిటీ, యజ్ఞ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ కీసర ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి,సి ఐ ఆంజనేయులు

- సీఐ ఆంజనేయులు పాత్రపై విచారణ.. ఇళ్లల్లో సోదాలు
- వివరాలు వెల్లడించిన ఏసీబీ డీఎస్పీ మజీద్ ఖాన్ అలీ

**కీసర, విశాల భారతి :**




పీడీఎస్ రైస్ కేసు విషయంలో బుధవారం అర్ధ రాత్రి బాధితుడి నుండి రూ. 5 లక్షల రూపాయలు లంచం తీసుకుంటూ ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి,సి ఐ ఆంజనేయులు ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.గురువారం ఉదయం కీసర పోలీస్ స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏసీబీ డీఎస్పీ మజీద్ ఖాన్ అలీ ఈ కేసు వివరాలను వెల్లడించారు. ఆగస్టు 31 వ తేదిన సివిల్ సప్లై అధికారులు అహ్మద్ గూడ ధర్మకంట వద్ద ఒక్క లారీలో పీడీఎస్ రైస్ తీసుకెళ్తున్నారు అని సమాచారం అందుకున్న జిల్లా సివిల్ సప్లై అధికారులు కీసర పోలీసులకు సమాచారం ఇచ్చారు.సమాచారం అందుకున్న కీసర పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని పట్టుకొని కీసర పోలీస్ స్టేషన్ కి తీసుకొచ్చారు.లారీ డ్రైవర్ అహ్మద్ ఖాన్ పై అలాగే పీడీఎస్ రైస్ కొనుకునే వైఖరి సయ్యద్ ఈర్షద్ పై కేసు నమోదు చేశారు.అసలు ఈ సయ్యద్ ఈర్షద్ నివాసం మల్కాజిగిరి ఈతనికి ముషీరాబాద్ లో స్క్రాప్ షాప్ ఉంది పీడీఎస్ రైస్ కొనుగోలు చేసి ఒక్క లారీ లోడు కాగానే కాకినాడ,మహరాష్ట్ర,రాజస్థాన్ కి సప్లై చేసేవాడు.

ఆగస్టు 31 వ తేదిన కీసర పోలీస్ స్టేషన్‌లో నమోదైన పీడీఎస్ బియ్యం (సివిల్ సప్లైస్) కేసులో బాధితుడు సయ్యద్ ఇర్షాద్‌కు 41 సి ఆర్పీ నోటీస్ ఇవ్వడానికి అలాగే మునుముందు ఈ కేసు విషయంలో ఎలాంటి వేధింపులు చేయకుండా ఉండేందుకు ఎస్ఐ 10 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేశాడు.బాధితుడు చివరికి 10 లక్షల రూపాయలకు ఒప్పుకున్నాడు.ఈ నెల 2 వ తేదీన బాధితుడి నుండి కీసర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద 2 లక్షల 35 వేల రూపాయలు తీసుకున్న ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి.మిగతా రూపాయలు ఎప్పుడూ ఇస్తావ్ అని అడగగా వారం రోజుల్లో ఇస్తాను ను బాధితుడు ఎస్ ఐ కి చెప్పడం జరిగింది.బుధవారం రాత్రి సుమారు 11:33 లకు రాంపల్లి చెరువు గణేష్ నిమజ్జనం స్థలం దగ్గరకు బాధితుడి కారు వెళ్లిన ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి.రాంపల్లి చెరువు వద్దకు వెళ్లి ముందే బాధితుడి నుండి 5 లక్షల రూపాయలు తీసుకొని లెక్కిస్తుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.దాంట్లో ఇంకా ఎవరు ఎవరు ఉన్నారు అని ఏసీబీ అధికారులు అడగగా సి ఐ ఆంజనేయులు కూడా ఉన్నాడు అనడంతో సి ఐ ఆంజనేయులను సైతం అరెస్టు చేసిన ఎసిబి అధికారులు.

**సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు పాత్రపై విచారణ**

ఏసీబీ ప్రాథమిక విచారణ లో ఎస్ఐ బాధితుడిని కీసర సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు వద్దకు తీసుకెళ్లినట్లు తేలిందని డీఎస్పీ తెలిపారు.ఆ సమయంలో సీఐ రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారని వెల్లడించారు.దీంతో ఈ కేసులో సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు పాత్రపై కూడా ఏసీబీ అధికారులు తీవ్రస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు.

**అధికారుల ఇళ్లల్లో ఏసీబీ సోదాలు**

ఘటన అనంతరం ఏసీబీ బృందాలు దాడులను వేగవంతం చేశాయి.బోడుప్పల్‌లోని ఎస్ఐ జ్ఞానేందర్ రెడ్డి నివాసంలోనూ,హబ్సిగూడలోని సీఐ ఆర్కపల్లి ఆంజనేయులు ఇల్లు, పరిసర ప్రాంతాల్లోనూ ఏసీబీ అధికారులు ప్రస్తుతం విస్తృతంగా సోదాలు నిర్వహించారు.ఈ కేసుపై పూర్తిస్థాయి దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.

## నిత్య అన్నదానంతో వినాయక మండపం

- భారీగా తరలివస్తున్న భక్తులు
- ఎంతమందికైనా భోజనం పెడతానంటున్న విజయేందర్ లాసియల్



**ముషీరాబాద్, విశాల భారతి:** స్ట్రీట్ నెంబర్ 10 లో విజయేందర్ లాసియల్ ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద నిత్య అన్నదానం ఘనంగా జరుగుతుంది. భారీగా తరలివస్తున్న భక్తులకు తగ్గట్టుగా అన్నదానం ఏర్పాటు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ప్రతిరోజు 2 వేల మందికి భోజన ఏర్పాట్లు చేస్తున్నామని ప్రతిరోజు భక్తుల సంఖ్య పెరుగుతున్న అన్నదానం చేయడంలో ముందుంటున్నామని చెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా గణపతిని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించడంతో కాలనీవాసులతోపాటు చుట్టుపక్కల ప్రజలు భారీగా తరలివస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది గణపతి ఉత్సవాలను నిర్వహిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు అన్నదానం చేపట్టడం ద్వారా విజయేందర్ లాస్యల్ తమ భక్తిని చాటుకుంటున్నారు. విజయేందర్ కుటుంబ సభ్యులు, సన్నిహితులు మేవయోలెట్ లాషియల్, సీజన్ లాషియల్, అన్ష్ లాషియల్, సియా లాషియల్ తో పాటు కాలనీవాసులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చింతపట్ల గ్రామంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

- జెండా ఆవిష్కరణ చేసిన గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్



**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** యాచారం మండలం పరిధిలోని చింతపట్ల గ్రామంలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్, జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ , పాలకవర్గం సభ్యులు, సెక్రటరీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. తదనంతరం చింతపట్ల గ్రామానికి బి ఆర్ ఆర్ ఫౌండేషన్ కుర్చీల పంపిణి చేశారు.ప్రజా సేవే లక్ష్యంగా బీఆర్ఆర్ ఫౌండేషన్ పనిచేస్తుందని గ్రామ సర్పంచ్ తొట్ట రమేష్ అన్నారు. చింతపట్ల గ్రామానికి బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామ్ రెడ్డి గ్రామ పంచాయితీ, డ్వాక్రా సంఘాలకు అంగన్వాడీ కేంద్రాలకు మొత్తం 40 కుర్చీలు అందజేశారు. గ్రామస్తులు బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బూడిద రామిరెడ్డికి, ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు దేవేందర్ గౌడ్, అంజని శ్రీను, భాగ్య జగన్, చంద్రకళ బి ఆర్ ఆర్ ఫౌండేషన్ సభ్యులు గొరిగె శివకుమార్, దేవరకొండ మల్లేష్, జానీ, దేవరాజ్, మనోజ్, శివ సాయి, గిరి, భరత్, వంశీ,డ్వాక్రా సంఘం సభ్యులు ఉమ, జ్యోతి, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



**సికింద్రాబాద్, విశాలభారతి :** సికింద్రాబాద్ లో గురువారం తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బౌద్ధనగర్ లోని వైభవ్ ఇంపీరియల్ ఫంక్షన్ హాల్ వద్ద బిజెపి మహంకాళి జిల్లా కార్యదర్శి మద్దెర్ల శ్యాంసుందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహంకాళి జిల్లా అధ్యక్షుడు గుండగోని భరత్ గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకట రమణి,మేకల సారంగపాణి, ప్రభు గుప్తా, కనకట్ల హరి, సందీప్ కిరణ్, మేకల హర్షకిరణ్, అంబాల రాజేశ్వర్ రావు, టీవీ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గోడలకు పెయింట్ వేయక శిథిలావస్థలో చేరాయి

- జిల్లా పరిషత్ పాఠశాల, ప్రాథమిక పాఠశాల భవనాలకు పెయింట్ వేయాలి
- దాదాపు రెండు సంవత్సరాలు నిల్వ ఉన్న పెయింట్ డబ్బాలు
- రంగాపూర్ గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ





**విశాల భారతి ఇబ్రహీంపట్నం ;** రంగారెడ్డి జిల్లా ,మంచాల మండలం, రంగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రాథమిక పాఠశాలలో స్కూల్ భవనలకు పెయింటింగ్ కోసం దాదాపు రెండు సంవత్సరాల నుండి నిల్వ ఉన్న పెయింటింగ్ బాక్సులు. ప్రభుత్వ పాఠశాలలో వాల్ పోస్టర్లు గోడలకు కలర్ వేయక భవనాలు శిథిల స్థితికి చేరుకున్నాయని సర్పంచ్ బాలకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి కలర్ డబ్బాల గడువు పూర్తి కాకముందే పెయింటింగ్ వేయాలని రంగాపూర్ గ్రామ సర్పంచ్ నేనావత్ బాలకృష్ణ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు సంబంధిత ఉన్నతాధికారులకు కోరారు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

- ఉద్యమంలో అసువులు బాసిన కుటుంబ సభ్యులకు సత్కరణ




**విశాల భారతి ఇబ్రహీంపట్నం;** జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర ఐటియ, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు.రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో గురువారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఐటిం, పరిశ్రమల శాఖ, శాసనసభ వ్యవహారాల మంత్రి జిల్లా ఇంచార్జీ మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బాబు అమరవీరుల స్తూపం వద్ద, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద నివాళ్లు అర్పించారు. పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో అశువులుబాసిన శేఖర్ రెడ్డి, సిరిపురం యాదగిరి, కాకి కుమార్, దినేష్ చంద్ర అమరవీరుల కుటుంబ సభ్యులను మంత్రి, శాసన సభ్యులు, కలెక్టర్ సత్కరించారు. ఈ వేడుకల్లో పి యు ఎఫ్ ఐ డి సి చైర్మన్ చల్లా నరసింహారెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, కిరణ్మయి, జిల్లా అటవీశాఖ అధికారి శివ ఆశిష్ సింగ్, శంషాబాద్ డిసిపి బి.రాజేశ్, జిల్లా రెవెన్యూ అధికారి శారద దేవి, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## చిరు 'కాకా'లో స్నేహ..
# మెగాస్టార్‌కి జోడీగా?

మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక చిత్రం 'కాకా' (Kaaka)పై టాలీవుడ్‌లో రోజురోజుకూ అంచనాలు తారాస్థాయికి చేరుకుంటున్నాయి. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి విడుదలైన ప్రచార చిత్రాలు, గ్లింప్స్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ఓ క్రేజీ రూమర్ ఫిల్మ్ సర్కిల్స్‌లో చక్కర్లు కొడుతోంది. అప్పట్లో అందం, అభినయంతో తెలుగు ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ప్రముఖ సీనియర్ నటి స్నేహ.. ఇప్పుడు మెగాస్టార్ సరసన నటించే గోల్డెన్ ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది.ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం, 'కాకా' చిత్రంలో స్నేహ చిరంజీవి భార్య పాత్రలో కనిపించనున్నారట. ఈ వార్త నిజమైతే కచ్చితంగా ఇది అభిమానులకు పండగలాంటి వార్తే అవుతుంది. కొన్నేళ్ల క్రితం ఒక ఇంటర్వ్యూలో స్నేహ మాట్లాడుతూ.. తన కెరీర్‌లో మెగాస్టార్ చిరంజీవితో ఒక్కసారైనా స్క్రీన్ షేర్ చేసుకోవాలని, అది తన చిరకాల కోరిక అని మనసులోని మాటను బయటపెట్టారు. ఆనాడు ఆమె పంచుకున్న కల ఇప్పుడు నెరవేరబోతుండటం విశేషం. వివాహం తర్వాత సినిమాలకు కాస్త గ్యాప్ ఇచ్చి, సెకండ్ ఇన్నింగ్స్‌లో చాలా సెలెక్టివ్‌గా మంచి ప్రాజెక్ట్స్ మాత్రమే ఎంచుకుంటున్న స్నేహకు.. ఈ సినిమా ద్వారా తెలుగు తెరపై మరోసారి భారీ రీఎంట్రీ లభించినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.